# ఓటమి

కె. వి. జనార్దనరావ్

ఆ రోజు విద్యార్థి యూనియన్ ఇనాగరల్ ఫంక్షన్. కాలేజీ ఆవరణ అంతా కోలాహలంగా ఉంది. ఆడిటోరియం మెల్లమెల్లగా అతిథులతో నిండుతూంది. లుంగీ. షర్ట్ వేసుకొనే అమ్మాయిలూ. చీర జాకెట్టు వేసుకొనే అమ్మాయిలూ, బెల్ బాటం పాంట్లు వేసుకొనే అబ్బాయిలూ. నేరోపాంట్లు తొడుక్కున్న అబ్బాయిలూ....అన్నిరకాల విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

ఛీఫ్ గెస్ట్ వచ్చేసరికి ఆరున్నరయింది. ఉపన్యాసాలు ముగియగానే బహుమతి ప్రదానం జరిగింది. తరువాత ఎంటర్ టెయిన్ మెంట్స్‌తో సభ సమాప్తమయింది.

రవీ, వాసూ మెల్లగా నడుస్తున్నారు. రవి చేతిలో అయిదారు ప్రైజులు వున్నాయి సహ విద్యార్థులు కనపడి అభినందిస్తున్నారు. వాటికి సమాధానాలు యిస్తూ ముందుకు సాగిపోతున్నారు రవీ. వాసూ.

ఇంతలో వారివైపు అరుణ, మరికొంత మంది స్నేహితురాళ్లూ వచ్చారు.

"కంగ్రాచ్యులేషన్స్ రవిగారూ !" అంది అరుణ అందరి కంటె ముందుగా.

"థాంక్స్ !" అన్నాడు రవి. మిగిలినవారు కూడా కంగ్రాచ్యులేషన్స్ చెప్పి ముందుకు సాగిపోయారు

"అరుణగారూ !" పిలిచాడు రవి. వెను దిరిగి చూసింది అరుణ.

ఏదో చెప్పబోయాడు. కాని అతని పెదవులు సమ్మె చేశాయి.

"ఏం లేదు. గుడ్‌నైట్" అనే వరకే రాజీకుదిరింది.

ఆమె చిరునవ్వు నవ్వి ముందుకు సాగి పోయింది.

* * *

క్లాస్ టెస్ట్ రాసి బయటకు వచ్చాడు రవి. ఇంకా అరుణ లోపలనే ఉంది. వరండాలో నిలుచుని పెదవులను బతిమాలుకున్నాడు రవి.... ఈసారైనా మనస్సులోని మాటను వెలిబుచ్చనిమ్మని.

పావుగంట తరువాత బయటకు వచ్చింది అరుణ.

"అరుణగారూ !"

అరుణ అతని దగ్గిరికి వచ్చి ఆగింది.

అతని పెదవులు మోసం చేశాయి చెప్ప దల్చుకున్న దానికి బదులు "టెస్ట్ బాగా రాశారా ?" అడిగాడు.

"ఏదో లెండి ఎలాగైనా ఫస్ట్ మీదేగా" అంది అరుణ

"ఫస్ట్ లాగే ఉంది. చూశారుగా – అర గంట కూడా వ్రాయలేదు" అన్నాడు రవి. ఇంతలో ఒక స్నేహితురాలు పిలవడంతో "వస్తానండి" అని చెప్పి వెళ్ళిపోయిందామె.

* * *

ఇంకో రెండు మూడు సార్లు తన మనసులోని మాట చెప్పడానికి అతను ప్రయత్నం చెయ్యడమూ. అది విఫలం కావడమూ జరిగాయి.

ఇలా లాభం లేదని కాగితం మీద పెట్ట దల్చుకున్నాడు.

అరుణ గారూ !

మీతో ఒక విషయం చెప్పాలని చాలా సార్లు ప్రయత్నించాను. కాని ఏదో బలహీనత నన్ను ప్రతిసారి అడ్డగించింది. ఇక ఆ ప్రయత్నం విరమించుకొని మీకే ఉత్తరం వ్రాస్తున్నాను.

మిమ్మల్ని చూసిన క్షణం నించీ నాలో ఏదో సంచలనం కలిగింది. అనుక్షణం మీ అందమైన ముఖాన్నే చూడాలనీ, మీ సన్నిధిలోనే గడపాలనీ మనసు మారాం చేస్తోంది. ఇప్పుడది నా అదుపులో లేదు. మొన్న జరిగిన క్లాస్‌టెస్ట్‌లో ఫస్ట్‌మార్క్ నాదేనని గమనించే ఉంటారు. నా పరిస్థితి నాకే అయోమయంగా ఉంది. మీరు నన్ను ఆదుకోకపోతే నేనేమౌతానో నాకే తెలియదు.

రవి.

ఆ ఉత్తరం పోస్ట్ చేసిన తరువాత చెప్పాడు వాసుతో.

"కొంప ముంచావురా రవీ ! ఆమె కాస్తా అపార్థం చేసుకొని ప్రిన్సిపాల్ దగ్గరకు పోతే నీ గతేమౌతుందో ఆలోచించావా" అన్నాడు కంగారుగా వాసు.

రవి అప్పుడు వాస్తవంలోకి వచ్చి, "అవున్రా వాసూ ! నేనా సంగతి ఆలోచించనే లేదు. మనసుకి తోచినట్లు చేశాను." అన్నాడు.

* * *

రెండు రోజుల తరువాత ....

క్లాసు అయిపోయింది. విద్యార్థులంతా బయటకు వస్తున్నారు. ఆ రోజు వాసు రాలేదు. రవి మెల్లగా వరండాలో నడుస్తున్నాడు. ఇంతలో వెనుకనించి "రవిగారూ" అన్న పిలుపు వినపడింది.

అరుణ అతని వద్దకు వచ్చింది. "ఒకసారి అలా వస్తారా ?" అంది. ఇద్దరూ చెట్లనీడకు వెళ్ళి నిలబడ్డారు. రవి గుండె దడదడా కొట్టుకుంటూంది. ఏమి చీవాట్లు వేస్తుందో అని భయపడసాగాడు.

"చూడండిరవిగారూ ! నిన్న అందిన మీ ఉత్తరంలో మీ పరిస్థితి వివరంగా వ్రాశారు. బాగానే వుంది. నాకో బావ వున్నాడనీ, నా చదువు పూర్తికాగానే మే మిద్దరం పెళ్ళి చేసుకోబోతున్నామనీ తెలిస్తే మీ రిలా చేసి వుండేవారు కాదేమో.

మీగురించి మంచిఅభిప్రాయం వుండట వల్ల దాన్ని గురించి రిపోర్ట్ చేసి మిమ్మలి బాధపెట్టదలచుకోలేదు.

చూడండి ! మీ కీ అభిప్రాయం కలిగే నేనేమైనా అతి చనువుగా ప్రవర్తించానా ? అన్నది అరుణ

"అబ్బే లేదండి. తప్పంతా నాదే. మీ అభిప్రాయం తెల్సుకోకుండా ఏవేవో ఆ చించుకున్నాను."

"తప్పొప్పులు వదిలేయండి రవిగారు ఎనీవే. ఈ విషయం మరచిపోయి పరీ లకు ప్రిపేరవండి. ఒక తెలివైన స్నేహి నిగా మీరు ఎప్పుడూ నామనసులో వుంటార నన్నొక స్నేహితురాలిగా గుర్తుంచుకోం అంతకంటే నేను చెప్పేది ఏం లేదు." అ మెల్లగా నడిచి వెళ్ళిపోయింది.

అతని కళ్ళలోని అశ్రుబిందువులు ఆ రూపాన్ని మసక మసకగా చేశాయి.

* * *

బి. ఏ. ఫస్ట్ ఇయర్ పరీక్షలు పూ


దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం



హస్తప్రయోగం, అంగము చిన్నదై ఆవపత కా మందుఅసంతృప్తి శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు, పోష్ట ద్వారానూ వైద్యంచేయబడును. వరిబీజం(బుడ్డ) మూత్రవ్యాధులు, ఆపరేషన్ లేకుండా రండి. డా॥ దేవర, ఫోన్: 551 మార్వాడిగుడివద్ద తెనాలి బ్రాంచి: 9 - డి. శివాజీస్ట్రీట్, మద్రాసు 17.

SUVARNA

య్యాయి.

ఓ రోజు సాయంత్రం ఇంటి ముందు లాన్‌లో కూర్చొని పేపరు చదువుకుంటు న్నాడు రవి.

ఇంతలో పనిమనిషి వచ్చి, అనాథ శరణా లయం మేనేజరుగారు వస్తున్నట్లు చెప్పింది.

ఆయన వస్తూనే "నమస్కారం రవి బాబుగారూ" అన్నాడు.

"నమస్తే కూర్చోండి" అన్నాడు రవి ఎదురుగా ఉన్న కుర్చీ చూపిస్తూ.

ఆయన కుర్చీలో కూర్చున్నాక, బాగ్ లోంచి ఒక ఇన్విటేషన్ కార్డు తీసి ఇస్తూ "అయ్యా! రేపు మన శరణాలయ వార్షి కోత్సవం మీరు తప్పకుండా దయచెయ్యాలి" అన్నాడు.

"అబ్బే నేనెందుకు లెండి. పెద్దలు చాలా మంది వస్తారుగా" అన్నాడు రవి.

"మీ తండ్రిగారు నెలకొల్పిన శరణా లయం వార్షికోత్సవానికి మీరు రాకపోతే ఎలాబాబూ! ఆ క్రిందటేడు వరకూ మీ తల్లి గారే వచ్చేశారు. క్రిందటేడు మీరు ఇలాగే త్రోసి పుచ్చారు. ఈ ఏడాది రాక తప్పదు."

"........ ..."

"మీరు రాకపోతే ఫంక్షన్ నిలుపు చెయ్యా వలసి వస్తుంది."

"అరే! అంత పని చెయ్యకండి. నేను తప్పకుండా వస్తాను."

"ఇక నేను శలవు తీసుకుంటాను బాబూ. రావటం మరచిపోకండి"

"మంచి దండి"

* * *

సాయంత్రం ఆరు గంటలకు సభ ప్రారంభ మయింది. ప్రముఖుల ఉపన్యాసాలు పూర్తయ్యాయి. శరణాలయంలోని బాల బాలి కలు ఒక నృత్య నాటిక ప్రదర్శించ బోతున్నట్టు "ఎనౌన్స్‌మెంట్" ఇచ్చారు.

రాధ వేషం వేసిన పాప ముఖం పరిచయ మైనదిగా తోచింది రవికి. పరీక్షగా చూశాడు. సందేహం లేదు. ఆ అమ్మాయి అచ్చం అరుణ లాగేవుంది ఆ కళ్ళూ, ఆ ముక్కూ, ఆ పెద వులూ అన్నీ అరుణనే జ్ఞప్తికి తెస్తున్నాయి. ఆ పాప గురించిన వివరాలు తెలుసుకోవాలని రవికి కుతూహలం కలిగింది.

ప్రోగ్రాం ముగిసినతరువాత శరణాలయం మేనేజర్‌ను కలుసుకున్నాడు. తెలిసిందేమి టంటే - ఆ అమ్మాయి తల్లి ఆ శరణాలయం లోనే ఆమెను ప్రసవించి మరణించింది. ఆమెకు నా అన్నవాళ్ళు లేరు


రవి మెదడులో అనేక ఆలోచనలు ముసురుకున్నాయి. తాను ఒంటరివాడు. ముందూ వెనుకా ఎవరూ లేరు. ఈ పాపను చేరదీసి, ఆమెలోనే అరుణను చూసుకుంటే? ఏం? అనిపించింది అతనికి.

మేనేజరు అంగీకారంపై ఆరాత్రే పాపను ఇంటికి తీసుకువచ్చేశాడు.

* * *

పాపను కాన్వెంట్‌లో చేర్పించి "లత"

## సంక్రాంతి ముగ్గు



—సుహాసిని, రాజమండ్రి-శీ

అని రిజిష్టరీలో పేరు వేయించాడు రవి.

రోజులు వేగంగా దొర్లిపోతున్నాయి. లత 'ప్రీ మెట్రిక్' లోకి వచ్చింది.

ఒక రోజు సాయంకాలం లతని బీచ్‌కి తీసుకువెళ్ళాడు రవి. కొంచెం దూరం నడిచి ఇసుకలో కూర్చున్నారిద్దరూ!

"వేరుశనగ పప్పు కొను మామయ్యా" అంది లత. అటుగా పోతున్న వేరుశనగ పప్పు అమ్మే కుర్రవాణ్ణి పిలిచి ఒక పావులాడి తీసుకున్నాడు రవి. అన్నీ ఆమె దోసిట్లో పోసి తనో నాలుగు తీసుకున్నాడు.

లత తనకిష్టమైన వేరుశనగపప్పు తింటూ ఉంటే ఆమెవైపే తదేకంగా చూస్తూ కూర్చున్నాడు రవి.

"ఏమిటి మామయ్యా అలా చూస్తున్నావ్"

"ఏంలేదు లతా. బాగా చదువుతున్నావా?"

"బాగానే చదువుతున్నా మామయ్యా. మొన్న పరీక్షల్లో న్యాచురల్ సైన్స్ ఫస్టొచ్చిందిగా" అంది లత.

"వెరీగుడ్! మిగతా సబ్జెక్ట్సులో కూడా రావాలి." అన్నాడు రవి. ఇద్దరూ లేచి ఇంటికి బయలు దేరారు.

* * *

ఒక రోజు భోజనాల దగ్గర అంది లత "మామయ్యా! డిగ్రీ అయిపోయినా నువ్వు ఉద్యోగ ప్రయత్నం చెయ్యవేం?"

"డబ్బున్న నాలాంటి వాళ్ళుకూడా ఉద్యోగాల కోసం ఎగబడితే పాపం నిరుద్యోగుల గతేం కావాలి లతా?" అన్నాడు రవి.

"నిజమే మామయ్యా! నీలాగా అవసరం లేని వాళ్ళు ఉద్యోగాలు చెయ్యడం మానేస్తే నిరుద్యోగ సమస్య కొంతవరకైనా తీరుతుంది. నీ ఉద్దేశ్యం నాకు బాగా నచ్చింది" అంది లత.

ఆ కళ్ళలోని మెరుపు అరుణను జ్ఞప్తికి తెచ్చింది

* * *

లత మెట్రిక్ ఫస్ట్ క్లాసులో పాసయ్యింది.

ఆమె స్కర్ట్లు వదిలి చీరల్లోకి అడు పెట్టింది. ఇంటర్ సి. బి జడ్ గ్రూప్‌ చేర్పించాడు రవి

అతని మనసులో పెనుతుఫాను రే తూంది. అతను మాస్తున్నంత సేపూ అరుణే గు కొస్తోంది. దురదృష్టం అరుణను వే చేసింది. ఈసారి అతను పోగొట్టుకొని ఉం దురదృష్టవంతుడు కాలేడు.

కానీ అతకీ తనకీ వయోభేదం ఎక్కువ గేళ్ళు. ఒకనాడు ఇరవై ఏళ్ళ తేడా ఉన్న అది సామాన్యంగా పెళ్ళికి అడ్డం కాదేమో కానీ ఈనాడ

లత తనని పెళ్ళిచేసుకోవానికి ఇష్టప తుందా?

ఆమెని ఈ విషయం అడగటం ఎలా?

ఈ విధమైన ఆలోచనలతో ఆరునె గడిచాయి

* * *

రాత్రి పదకొండున్నర అయింది. గదిలో టేబుల్ లైట్ ఇంకా వెలుగుతోం ఇక పడుకోమని చెప్దామని లోపలికి వెళ్ళా రవి. టేబుల్ మీద తల పెట్టుకుని ని పోతోంది లత. ప్రక్కనే ఒక పుస్త తెరచి ఉంది. దానిమీద ఓ పెద్ద కాగిత పెన్నూ ఉన్నాయి

ఏమిటో అని తీసి చూశాడు రవి.

"డియర్ రవీ,

మన ప్రేమ రహస్యంగా ఉంచడం నా కేమాత్రం ఇష్టంలేదు. మామయ్యా తెలియకుండా నిన్ను ప్రేమించినందుకే నే చాలా బాధపడుతున్నాను. మామయ్య నా కోర్కె ఎప్పుడూ కాదనడు. రేపు సాయం త్రము మా ఇంటికి "టీ"కి వస్తే నిన్న ఆయనకు పరిచయం చేస్తాను. నువ్వు వ

విషయం మాట్లాడు. ఆయన అనుమతితో మన
మిద్దరం భార్యాభర్తలం అవుదాం
— లత"

చదవడం ముగించిన రవి ముఖం స్వేద బిందువులతో నిండిపోయింది. ఉత్తరం యథాస్థానంలో ఉంచి, లైటార్పి బయటకు నడిచాడు.

* * *

కాలేజీకి వెళ్ళడానికి తయారవుతోంది లత. రవి లోపలికి వచ్చాడు.

"కిరణ్ ఎవరు లతా?" అని అడిగాడు.

"క్షమించు మామయ్యా, నీకు తెలియకుండా..."

"ప్రేమించావ్....అంతేనా పరవాలేదులే లతా, ఇంతకీ అతనెవరు?"

"మనవాళ్ళే మామయ్యా....సెకండియర్ బి. ఎస్సి. చదువుతున్నాడు. నాకు అర్థంకాని పాఠాలు అవీ చెప్తుంటాడు .... ఆ విధంగా మా పరిచయం పెరిగింది." అని తలవంచుకుని మెల్లగా చెప్పింది.

"నువ్వతన్ని పెళ్ళి చేసుకోదల్చుకున్నావా?"

"............"

"చెప్పు లతా!"

"ఊఁ!"

"సాయంత్రం అతన్ని టీకి పిలువమ్మా, అతని నిర్ణయం కూడా తెలుసుకుని వాళ్ళ పెద్దలతో మాట్లాడుతాను."

"అలాగే మామయ్యా!" అని అక్కణ్ణించి పారిపోయింది లత.

ఒక గాఢమైన నిట్టూర్పు విడిచాడు రవి.
ఓటమి అతనికి కొత్త కాదు.

★

# ఇదేనా సమతంటే?

— డి. సి. కేశవరావు

ఇది స్వార్థపూరితలోకం
ఉన్నవాళ్ళకు కోరిన స్వర్గం
లేనివాళ్ళకిది తీరని శోకం
ప్రత్యక్ష నరకం,
ఈ స్వతంత్ర రాజ్యం
ఈ శాంతికాముక దేశం
సమత మమతలతో
సర్వం సాధిస్తూ....
ప్రగతి పథంలో పయనిస్తూందని
అంటున్నారు పెద్దలు,
వింటున్నాం చదువుకుంటున్నాం
మనం, కాని....
పొట్టివాళ్ళను మొట్టి
పొడుగువాళ్ళను నెట్టి
అన్నిసుఖాల్ని అందుకొంటున్నారు
కొందరు టక్కరిబాబులు,
లాభాలతో - లంచాలతో
చీకటి వ్యాపారాలతో
అందర్ని దోచుకుంటూ
ధనికులు మరీ ధనికులై పోతున్నారు
నిరుద్యోగం - కరువు కాటకాలతో
కూటికోసం కటకటలాడుతూ
పేదలు మరీ పేదలై పోతున్నారు
ఒకని జీవితం పన్నీటిమయం,
మరొకని జీవితం కన్నీటి మయం
ఒకరిమీద పూలవాన,
మరొకరిమీద రాలవాన,
ఇటునిండిన కడుపులు,
అటుఎండిన కడుపులు,
మాటల్లో తేనెలు....
చేతల్లో కాలకూట విషాలా,
ఇదేనా సాధించిన ప్రగతి,
ఇదేనా మనంకోరిన సుగతి,
ఇదేనా సర్వమానవ సమత?
ఇదేనా మంచినిపెంచే మానవత?